నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 5 డిసెంబర్ 2023 TUESDAY, DECEMBER 5, 2023 | NALGONDA | పేజీలు PAGES : 8



బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆ పార్టీ నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, మల్లయ్యయాదవ్ వెళ్లి తాజా పరిస్థితులపై చర్చించారు.

అర్వపల్లి మండలం బొల్లంపల్లిలో పొలం దమ్ము చేస్తున్న రైతు



# యాసంగి బాటలో...



మధ్య పేజీల్లో..

**పొలం దారి పట్టిన రైతన్నలు**
**ఎన్నికల కోలాహలం ముగియడంతో సాగు పనుల్లోకి..**
**యాసంగి దుక్కులు సిద్ధం**
**జనవరి 15 నాటికి పూర్తి కానున్న వరి నాట్లు**
**సూర్యాపేట జిల్లాలో 4లక్షల ఎకరాల్లో వరి సాగుకు అంచనా**

యాసంగి సాగుకు రైతాంగం సిద్ధమైంది. పల్లెల్లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం ముగియడంతో రైతులు తమ పనుల్లో నిమగ్నమయ్యారు. యాసంగి సాగు కోసం దుక్కులు దున్నతూ బిజీ అయ్యారు. సూర్యాపేట జిల్లాలో కాళేశ్వరంతోపాటు మూసీ, నాగార్జునసాగర్ ఆయకట్టు కింద గత యాసంగిలో 5.45 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేయగా, 75వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగయ్యాయి. ఈసారి నాగార్జునసాగర్ జలాశయంలో నీళ్లు లేకపోవడంతో ఆయకట్టు కింద సాగు ఆందోళనకరంగా మారింది. అయినా 4 లక్షల ఎకరాల్లో వరి, మరో 20వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు కావచ్చని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. 1.50 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు అవసరమని భావిస్తూ, ఆ మేరకు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

– సూర్యాపేట, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)

# కాంగ్రెస్‌లో పోరు షురూ..

## సీఎం కుర్చీ వివాదంలో కీలకంగా ఉమ్మడి జిల్లా సీనియర్లు

**రేవంత్‌కు వ్యతిరేకంగా ఉత్తమ్ లాబీయింగ్**
**ఇప్పటివరకు ఉత్తమ్ వర్గానిదే పైచేయి**
**చెరో దారిలో కోమటిరెడ్డి బ్రదర్స్**
**ఉత్తమ్, వెంకట్‌రెడ్డి మధ్య అమాత్య పోరు**
**రసవత్తరంగా జిల్లా కాంగ్రెస్ రాజకీయం**

8లో..



అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని ఆస్వాదించక ముందే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో లొల్లి షురూ అయ్యింది. అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలే కీలకంగా ఉండడంతో జిల్లా రాజకీయాలు సైతం రసవత్తరంగా మారాయి. ముఖ్యమంత్రి కుర్చీ కోసం కాంగ్రెస్‌లో తీవ్ర వివాదం నెలకొంది. ఇందులో జిల్లా నుంచి సీఎం రేస్‌లో ఉన్న ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని సీఎం కాకుండా అడ్డుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు చర్చ సాగుతున్నది. జిల్లాలోని కీలక నేతలు సైతం రెండు వర్గాలుగా విడిపోయారు. రేవంత్‌రెడ్డి అనుకూల, వ్యతిరేక వర్గాలుగా పైచేయి కోసం పట్టు బిగించారు. ఈ క్రమంలో కోమటిరెడ్డి బ్రదర్స్ చెరోవైపు మొగ్గుచూపుతుండడం ఆసక్తికరంగా మారింది. సీఎం కుర్చీ కోసం సాగుతున్న పోరులో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిలువగా, తమ్ముడు రాజగోపాల్‌రెడ్డి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క టీమ్‌తో జతకట్టారు. ఉత్తమ్‌కు సీఎం ఛాన్స్ రాకపోతే జిల్లా నుంచి మంత్రులుగా ఉత్తమ్, కోమటిరెడ్డిలో ఎవరో ఒకరా.. లేదా ఇద్దరూ ఉంటారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)

# హైవేపై అగ్ని కీలలు

- నల్లగొండ శివారులో అర్ధరాత్రి ట్రావెల్స్ బస్సు దగ్ధం
- గాఢ నిద్రలో ఉన్న ఒకరి సజీవ దహనం
- అద్దాల నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్న ప్రయాణికులు



పూర్తిగా దగ్ధమైన ట్రావెల్స్ బస్సు

3లో..

# భూసారం.. పంటలకు మూలాధారం

మధ్య పేజీల్లో..

**అశాస్త్రీయ, అసహజ పద్ధతుల్లో భూమి నిస్సారం**
**ఆరోగ్యవంతమైన నేలలతోనే జీవ వైవిధ్యం సాధ్యం**
**నేలలను పరిరక్షిస్తేనే సుస్థిర ఉత్పత్తులకు అవకాశం**
**నేడు ప్రపంచ మృత్తికా దినోత్సవం**